## కర్ణాటకకు ఇసుకను తరలిస్తే అడ్డుకుంటాం

అగళి, జూన్ 28 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

అగళి మండలంలో దాదాపు 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో సువర్ణ ముఖి నది ఉంది. ఎగువ ప్రాంతంలో కురిసే వర్షానికి ఆ సువర్ణముఖి నదిలోకి ఇసుక చేరుతుంది. ఇసుకను ప్రభుత్వం ఉచితంగా పేదలు ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించింది. ఇంత వరకు ప్రభుత్వ ఇళ్లే మంజూరు కాలేదు, కానీ సువర్ణముఖి నదిలోని ఇసుక మాత్రం ఖాళీ అయింది. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు స్వార్థపరులు ఇక్కడ ఇసుకను కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారని ఇక్కడి ఇసుకను అక్కడకు తరలిస్తే ఇక్కడ ఇబ్బందులు తప్పవని గ్రహించిన రైతులు కన్నెర్ర చేస్తున్నారు. గత 30 ఏళ్ల క్రితం సువర్ణముఖి నదిలో ఉన్న ఇసుకను తోడి కర్ణాటకకు అమ్ముకోవడం మూలంగా వేలాది వక్క, కొబ్బరి చెట్లతోపాటు, వేలాది బోరు బావులు, కుంటలు, ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత రెండుమూడేళ్లుగా వర్షాలు అనుకూలిస్తుండటంతో గత 30 ఏళ్లుగా నిండని అగళి చెరువు సైతం మూడేళ్ల క్రితం నిండి మరువ పారింది. ఇప్పటికీ మండలంలోని చెరువుల్లో రెండు మూడు నెలలకు సరిపోయే నీరు నిల్వ ఉంది. ఇసుకను యదేచ్ఛగా తోలితే భూ గర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులు అడుగంటి వక్క, కొబ్బరి చెట్లు పండ్ల తోటలు బావులు ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడి మండలాల వారు అక్కడే అవసరమయ్యే ఇసుకను తోలుకోవాలి కానీ ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు తోలితే సమస్యలు ఎదురవుతారని, ఈ విషయమై జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిష్టప్ప, క్లస్టర్ కో కన్వీనర్ శివన్న, ఈరన్న, రాజు, గిరీష్, కిష్టప్పయ్య, రమేష్ తదితరులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే ఇసుకను ఇతర ప్రాంతాలకు తోలితే అడ్డుకుంటామని సమావేశంలో తీర్మానించారు.

## 20 రోజులుగా తాగునీరు లేక ఇబ్బందులు

అగళి, జూన్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొమరేపల్లి, కదిరేపల్లి గ్రామాల్లో గత 20 రోజులుగా శుద్ధజలం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అగళి సంతమార్కెట్‌లో ఉన్న మథర్‌ప్లాంట్ నుంచి స్టీల్ ట్యాంకర్లకు నీటిని నింపి తాగునీటి సిస్టన్‌లకు నీటిని సరఫరా చేస్తారు. అక్కడ తాగునీరు అవసరమైన వారు రూ.5 కాయిన్‌ను అందులో వేస్తే 20 లీటర్ల మంచి నీరు వస్తుంది. ఆ శుద్ధనీరు బాగున్నాయని ప్రజలు అంటున్నారు. కానీ 20 రోజులుగా కొమరేపల్లి, కదిరేపల్లి గ్రామస్తులకు తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇబ్బందులను గమనించిన ప్రైవేట్ వ్యక్తులు రూ.10 నుంచి 20 గుంజి తాగునీటిని సరఫరా చేస్తుంటే తప్పదని ప్రజలు వాటిని తీసుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం ఐద రూపాయలకు ఇస్తుంది కానీ చిన్న సాంకేతిక లోపాల వల్ల వాటిని మరమ్మత్తు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులు నీటిని రూ.20 ప్రకారం అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. అవి భాగుంటాయా లేదా అని పరిశీలించేవారు దిక్కులేదు. ప్రైవేట్ వ్యక్తులు సరఫరా చేసే నీటిని సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ శాఖవారు నీటి నాణ్యతను పరిశీలించకపోవడంతో వారు సరఫరా చేసే నీరు సక్రమంగా ఉండవని ప్రజలు అంటున్నారు. కావున మండలంలో చెడిపోయిన తాగునీటి సిస్టన్‌లను(పథకాలను) సత్వరమే మరమ్మత్తు చేసి ప్రజలకు మంచి నీరు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ

అగళి, జూన్ 28 ప్రభాతవార్త


పంపిణీ చేస్తున్న ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు

అగళి మండలంలో 1, 2 తరగతులు చదువుతున్న విద్యార్థులకు 466 బ్యాగులు, 3, 4, 5 తరగతులు చదువుతున్న 774 బ్యాగులు, 6 నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు 1851 బ్యాగులు మొత్తం మండలానికి 3091 బ్యాగులు శుక్రవారం చేరాయని వాటిని ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు తమ కార్యాలయం సిబ్బందితో అన్ని స్కూళ్లకు పంపిణీ చేయించారు. సోమవారంతో మొత్తం మండలంలోగల 1 నుంచి 10 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు బుక్కులు, వర్క్‌బుక్స్, నోట్ పుస్తకాలు ఉన్నత పాఠశాలలకు మాత్రమే, మూడు జతల యూనిఫాం, షూలు, సాక్సులు, బెల్టులు, డిక్షనరీ, ప్రాక్టికల్ డిక్షనరీ, బ్యాగులు ఇలా 10 రకాల వస్తువులను ప్రభుత్వం నుంచి ఉచితంగా రావడమే కాకుండా తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.13000 డబ్బులు తల్లుల ఖాతాల్లోకి జమా అయ్యాయని, పిల్లలు సంతోషంగా పాఠశాలలకు వె ళ్తున్నారని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు.

## ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల స్థానాలకు దరఖాస్తులు చేసుకోండి

బత్తలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల స్థానాలకు దరఖాస్తులు చేసుకోవాలని బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరున్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఫైరోజ్ బేగం ఆదేశాల మేరకు బత్తలపల్లి మండలంలో రెండు ఆశా వర్కర్లు స్థానాలను ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అందులో మాల్యవంతం చెర్లోపల్లి, ఓబుళాపురం స్థానాలు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి జులై 4వ తేదీ వరకు అవకాశం ఉంటుందన్నారు. కావున అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## కారు ద్విచక్రవాహనం ఢీ ఇద్దరికి తీవ్రగాయాలు

బత్తలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

జాతీయ రహదారి బత్తలపల్లి బైపాస్లో వేల్పుమడుగు క్రాస్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా.. తాడిమర్రి మండలం మర్రిమేకలపల్లి గ్రామానికి చెందిన మల్లేసు తన మామను పిలుచుకొని బత్తలపల్లి మండలం వేల్పుమడుగుకు ద్విచక్రవాహనంలో వెళ్లి విడిచి తిరుగు ప్రయాణం అయ్యాడు. వేల్పుమడుగు గ్రామానికి చెందిన వెంగముని బత్తలపల్లికి వచ్చేందుకు వేచివుండగా ద్విచక్రవాహనంలో ఎక్కివస్తున్నారు. బత్తలపల్లి బైపాస్ వద్దకు రాగానే రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో అనంతపురం నుంచి తంబాలపల్లికి వెలుతున్న కారును గమనించకుండా నియంత్రణ కోల్పోయి ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వెలుతున్న ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. అదేకారులోనే క్షతగాత్రులను ఆర్ డి టి ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు కారు డ్రైవర్ రమేష్ రెడ్డి అందించారు. కారులో ఉన్న రెండేళ్ల చిన్నారికి స్వల్పగాయాలు కాగా, రమేష్ రెడ్డి అతని భార్య క్షేమంగా బయటపడ్డారు. వెంగమునిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను ఆరా తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మల్లేసు , వెంగముని

## వినోద్ ధైర్యంగా ఉండు అన్ని విధాలుగా ఆదుకుంటాం..

### - మాజీ మంత్రి రఘువీరారెడ్డి,

మడకశిర టౌన్ జూన్ 28 ప్రభాతవార్త


పాత్రికేయుడు వినోద్ కుమార్‌ను పరామర్శించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి,

మడకశిర పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు వినోద్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ కర్ణాటక ప్రాంతంలో మానస హాస్పిటల్ చికిత్స చేయించుకున్న నిమిత్తం సీనియర్ పాత్రికేయుడు వినోద్ కుమార్ ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి శనివారం మధ్యాహ్నం వినోద్ కుమార్ తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి సిడబ్ల్యూసి మెంబర్ ఎన్ రఘువీరారెడ్డి వినోద్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కొలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్, డాక్టర్ రవిశంకర్, కాంగ్రెస్ నాయకులు పాత్రికేయులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకానికి అర్హత ఉన్న పెన్షనర్ల మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోండి...!

### అర్హత గల పెన్షనర్లకు ఎంపీడీవో సూచన....

ధర్మవరం రూరల్ జూన్ 28 ప్రభాతవార్త


లబ్ధిదారులకు సమాచారం తెలుపుతున్న ఎంపీడీవో

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద నవంబర్ 2019 నుండి నవంబర్ 2023 మధ్య కాలంలో మరణించిన పురుష పెన్షనర్ల భార్యల వివరాలను నవీకరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక నూతన ప్రత్యేక విధానాన్ని రూపొందించిందని ఎంపీడీవో సాయి మనోహర్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2019 నుండి 2023 నవంబర్ మధ్యకాలంలో మరణించిన పురుష పెన్షనర్ల భార్యల వివరాలు మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని పెన్షనర్లకు ఎంపీడీవో తెలియజేశారు. పాత ఎన్టీఆర్ భరోసా యాప్‌ను అన్‌ఇన్‌స్టాల్ చేసి, ప్రభుత్వం నుండి అందిన ఏ.పీ.కె ద్వారా కొత్త యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని యాప్ ద్వారా మరణించిన పెన్షనర్ల భార్యల వివరాలు ఆధార్, మొబైల్ నెంబర్ ఆధారంగా నమోదును ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అర్హత గల పెన్షన్ లబ్ధిదారులకు మూడు రోజులు గడువులో మొబైల్ యాప్ ద్వారా గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు, మరియు సంబంధిత శాఖల అధికారులు నమోదు ప్రక్రియను పూర్తి చేయించాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలియజేశారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 12కుటుంబాలు..!


వైసిపి నాయకులకు పసుపు కండువా కప్పి టిడిపిలో ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి,

మడకశిర టౌన్ జూన్ 28 ప్రభాతవార్త

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేస్తున్న అభివృద్ధిని చూసి వైకాపా పార్టీని విడి తెలుగుదేశం పార్టీలోకి చేరామని ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం వైకాపాల టిడిపిలో చేరిన నాయకులు తెలిపారు . మడకశిర మండల పరిధిలోని ఆమీదాలో గొంది పంచాయితీ ఏఆర్ రోప్పం గ్రామానికి చెందిన 12 వైసీపీ కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వైకాపా పార్టీని విడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలు, ఎమ్మెల్యేరాజు, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల పోరాటపటిమ మమ్మల్ని వైసీపీనివీడేలా చేశాయని వారు అన్నారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ తోనే మడకశిర నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. మీతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు అన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పే స్వామి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, భాస్కర్‌రెడ్డి, రంగేగౌడ్, రామచంద్ర ముత్యాలప్ప, హనుమంతరాయప్ప, అంజి, ఆనందప్ప పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి

అమరాపురం జూన్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త నాగరాజు(45) గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్. పరామర్శించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీ ధనుంజయ, మాజీ సర్పంచి జోగేంద్ర, సిద్దేశ్, నటరాజ్ ,నరసింహమూర్తి, తదితరులు అతని భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి ఒక కూతురు కొడుకు తో పాటు ప్రస్తుతం భార్య గర్భవతి. ఆ కుటుంబానికి అన్ని విధాల వైకాపా పార్టీ అండగా ఉంటామని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## జయానందరెడ్డికి డాక్టరేట్

పుట్టపర్తి (కల్చరల్), జూన్ 28, ప్రభాతవార్త



డాక్టరేట్ అందుకుంటున్న జయానంద రెడ్డి

ప్రముఖ పత్రికలో శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో చీఫ్‌గా పనిచేస్తున్న జయనందరెడ్డికి తమిళనాడు రాష్ట్రానికిచెందిన ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ మేరకు శనివారం తమిళనాడురాష్ట్రం హోసూరు పట్టణం నందు గౌరవ డాక్టరేట్‌ను అందించినట్లు ఆయనతెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలు గుర్తించి ఏషియన్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ అకాడమీ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. పలు సామాజిక సేవ కార్యక్రమాలు గుర్తించి అవార్డు ఇచ్చినందుకు యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇంకా పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన సందర్భంగా జయ నందన్ రెడ్డిని పలు జర్నలిస్ట్ సంఘాలు, జర్నలిస్టు మిత్రులు మరియు ప్రజా సంఘాల నాయకులు అభినందలు తెలిపారు.


## భూముల కౌలుకు వేలంలో భారీగా పెరిగిన ఆదాయం

### -9.67 ఎకరాల భూమి రూ.1.62 లక్షలకు కౌలు ఖరారు


బహిరంగ వేలం నిర్వహిస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త

ఆలయ భూములను కౌలుకు ఇవ్వడానికి బహిరంగ వేలం నిర్వహించగా దేవాదాయశాఖకు భారీగా ఆదాయం పెరిగింది. ఉరవకొండ పట్టణంలోని సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయానికి చెందిన మండల పరిధిలోని


వేలంలో పాల్గొన్న పాటదారులు

రేణుమాకులపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 103లోని 9.67 ఎకరాల భూమిని కౌలుకు ఇవ్వడానికిగాను ఉరవకొండ సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పామిడి సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య పర్యవేక్షణలో శనివారం పట్టణంలోని సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహించారు. భూమిని కౌలుకు దకి ్కంచుకోవడానికి రైతుల మధ్య పోటీ పెరిగి మొత్తం 9.67 ఎకరాల భూమికి 1,62,400 రూపాయలు కౌలు ఖరారైంది. ఈ సందర్భంగా సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇదివరకు మొత్తం భూమికి కేవలం 18,000 రూపాయలు కౌలు వస్తుండగా బహిరంగ వేలం ద్వారా 1,44,400 రూపాయలు ఆదాయం పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది నాగరాజు, మంజు పాల్గొన్నారు.

## రేపు మహాత్మా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

### -కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బసవరాజు

ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎం.బసవరాజు

పట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాలలో ఈనెల 30వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్, సీడప్ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బసవరాజు శనివారం తెలిపారు. ఈ జాబ్‌మేళాలో దాదాపు 10కి పైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొని ఉద్యోగులను ఎంపిక చేసుకుంటాయన్నారు. ఉద్యోగాలు పొందాలనుకునే 10వ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న వారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఎన్ఏపియుఎన్‌వైఎం.ఎపి.జీవి.ఇన్/యూసర్ రిజిస్ట్రేషన్ నందు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు మొబైల్ నంబర్ 98855 08017, 7013800115కు సంప్రదించాలని సూచించారు.

## పంచాయతీ కార్యదర్శులకు పనిభారం తగ్గించండి

పుట్టపర్తి టౌన్, జూన్ 28, ప్రభాతవార్త


కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

గ్రామపంచాయతీ కార్యదర్శులకు విపరీతమైన పనిభారాలు పెడుతున్నారని వాటిని తగ్గించాలని కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు డి.విశ్వనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ కలెక్టరేట్ వద్ద ప్లే కార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ వి ఆర్ ఎస్ డేటా ప్రకారం పారిశుద్ధ్య పనులపై రోజు ఆరు గంటలకే ఫోటో తీసి పెట్టాలని నిబంధన వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పారిశుద్ధం ఒక్కటే కాకుండా ఇతర పనులు కూడా ప్రభుత్వం అప్పచెప్పుతుండటంతో పని భారంతో సతమతమవుతున్నామన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ట్రై సైకిల్లు ద్వారా పని చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ఒక్కో పంచాయతీలో మజారా గ్రామాలు ఉండటం వల్ల ఒక క్లాప్ మిత్రాను కుటుంబాలు బట్టి నియమించి వారికి సరైన వేతనం ఇవ్వాలన్నారు. గ్రామ సచివాలయంలో అనేక సర్వీసులను చేయించడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. గ్రామ సచివాలయాల సిబ్బంది అందరిపైనా ఆజమాయిషి అధికారం బాధ్యతలు ఇవ్వాలని కోరారు. అనంతరం డి ఆర్ వో విజయసారధికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఐగా పదోన్నతి పొందిన అమరాపురం మండలం వాసి

అమరాపురం జూన్ 28 ప్రభాతవార్త


పదోన్నతి పొందిన మండల వాసి దృశ్యం

అమరాపురం మండలం కే.శివరం గ్రామపంచాయతీ రామదేవరపాట్టి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గుమ్మన్న సోదరుడు టి. రాఘవేంద్ర సీఐగా పదోన్నతి పొంది అనంతపురం జిల్లాకు పోలీసు ఉన్నతాధికారులు పోస్టింగ్ ఇవ్వడం ద్వారా ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా రైల్వే కోడూరు రిజర్వ్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ అనంతపురం రిజర్వు సీఐగా పదోన్నతితో రావడం పట్ల ఆ గ్రామంలోని యువకులు సర్పంచ్ చిత్తన్న, కెంకెర శేషు, మద్దనకుంట రఘు, దేవగానపల్లి మంజుయాదవ్ ,ఉపాధ్యాయుడు మహేష్, శివకుమార్, శ్రీరామప్ప, తమ్మరాయప్ప తదితరులు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీఐగా పదోన్నతి పొందిన రాఘవేంద్ర సోదరుడు ఉపాధ్యాయుడు గుమ్మన్నకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

విడపనకల్లు జూన్ 28 ప్రభాతవార్త :

ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఉద్యమంలో విద్యావంతులను భాగస్వామ్యం చేయాలనే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలకు అనుగుణంగా, అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బరావ్ మాదిగ ఆధ్వర్యంలో విడపనకల్లు మండలంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంటర్, డిగ్రీ చదువుకున్న మేధావులకు ఎమ్మార్పీఎస్‌లో బాధ్యతలు అప్పగించే ప్రక్రియలో భాగంగా ఈ ఎన్నిక జరిగింది. విడపనకల్లు మండల పర్యటనలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో, వి. కొత్తకోట గ్రామానికి చెందిన మీనుగ వన్నూరు స్వామి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా, ఉండబండకు చెందిన మాదిగ భూపతి ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ, విడపనకల్లు మండల ఇన్‌ఛార్జి కొత్తకోట ఎర్రిస్వామి, మల్లెల ప్రకాశ్, రాజ్ కుమార్, సింగాడి తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ మండలంలో ఎమ్మార్పీఎస్ లక్ష్యాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వివాహిత మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు

బత్తలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆర్ డి టి ఆసుపత్రిలో టీచర్గా పని చేస్తున్న ఓ వివాహిత కనిపించకుండా పోయిందని భర్త రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం పోలీసులు విలేకరులతో మాట్లాడుతూ బత్తలపల్లి గ్రామం ఆర్డిటి హస్పటల్ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న బొడ్డు రవి బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్ లోని ఐటీ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నాడన్నారు. తన భార్య శ్రీలత కూడా ఇటీవలే బుక్కరాయసముద్రం ఆర్డిటి స్కూల్లో పనిచేస్తూ బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్కు బదిలీకావడంతో ఇక్కడకూడా టీచర్‌గా పనిచేస్తూ ఉండేదన్నారు. శుక్రవారం సాయంత్రం డ్యూటీ నుండి ఇంటికి వచ్చిందన్నారు. రవి కూడా ఇంట్లో ఉండగా తన ఆఫీసు నుండి ఫోన్ రావడంతో ఆఫీస్ కి వెళ్ళినాడని, వెళ్లిన సమయంలో శ్రీలత తనభర్తకు ఫోన్‌చేసి పక్కింటివారి ఫంక్షన్ వెళ్లేందుకు గిఫ్ట్ తీసుకుని రమ్మని చెప్పిందన్నారు. రవి గిఫ్ట్ తీసుకొని ఇంటికి వెళ్లిగా ఇంట్లో శ్రీలత కనిపించకపోయేసరికి శ్రీలతకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అనిరావడంతో క్వార్టర్స్‌లోనూ, చుట్టుపక్కలవెతికినట్లు తెలిపారు. చుట్టుపక్కల వెతికినప్పటికీ కనిపించకపోయేసరికి శనివారం పోలీస్ స్టేషన్కు వచ్చి శ్రీలత భర్త రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

బత్తలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త


ఆత్మహత్య చేసుకున్న యువకుడు( ఫైల్ ఫోటో)

మండలంలోని రామాపురంలో శనివారం సాయంకాలం యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రామాపురం గ్రామానికి చెందిన కప్పల ఆదినారాయణ కుమారుడు కప్పల నారాయణస్వామి(22) అలియాస్ బిందు తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు ఆర్డిటి ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లువైద్యులు పేర్కొన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు.

## తెదేపా మండల అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎపిఓ

గుడిబండ జూన్ 28 ప్రభాతవార్త


లక్ష్మీనరసప్ప తో ఉపాధి హామీ సిబ్బంది

మండల పరిధిలోని కెకె పాళ్యం గ్రామంలో నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్పను ఎపిఓ జగదీష్ తన సిబ్బందితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసప్ప మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ తిరుమల గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్

### -ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో మొదలైన కార్యక్రమం


పిచ్చి మొక్కలు తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో శనివారం ఉరవకొండ


మురుగునీటి కాలువలు శుభ్రం చేస్తుండగా పర్యవేక్షిస్తున్న ఈవోఆర్‌డీ పి.సతీష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ ప్రారంభమైంది. సర్పంచ్ మీనుగలలిత నేతృత్వంలో ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, ఈవోఆర్‌డీ పి.సతీష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్ పర్యవేక్షణలో శనివారం తొలిరోజు పట్టణంలోని అంబేద్కర్ నగర్, నెహ్రూ నగర్‌లోని వీధులన్నింటిని శు భ్రంచేసిన పారిశుద్ధ్యకార్మికులు పిచ్చి మొక్కలుతొలగించి మురుగునీటి కాలువలనుశుభ్రంచేసి పొడిసున్నం చల్లారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా మంత్రి ఆదేశాలతో ఈకార్యక్రమాన్ని పకడ్బందీగా చేపడుతున్నామని వివరించారు.

## జూలై 1న అన్ని పంచాయతీల్లో గ్రామసభలు

### -మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 1వ తేదీన మండలంలోని అన్ని పంచాయతీలలో రాజీవ్ గాంధీ పంచాయతీ సశక్తికరణ్ అభియాన్ (పీజీపీఎస్ఏ) కార్యక్రమం కింద గ్రామసభలు జరుగుతాయని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభలో వార్షిక ఖాతాల నివేదిక, ఆడిట్ నివేదిక, గత సంవత్సర పరిపాలనపై నివేదిక, సంవత్సరానికి సంబంధించిన పనుల కార్యక్రమం, కొత్త కార్యక్రమం బడ్జెట్, వార్షిక కార్యక్రమం, కొత్త పన్నులు, ఉన్న పన్నులు పెంచడానికి ప్రతిపాదనలు, పథకాలు, లబ్దిదారులు, స్థానాల ఎంపిక, నిర్దేశించబడిన ఇతర అంశాలను చర్చించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది గ్రామసభలకు తప్పక హాజరుకావాలని సూచించారు.

05ATP28_05ATP28.qxd 28-06-2025 PM 10:55 Page 1



## తారక్‌దీప్‌ను అభినందించిన జె.సి పవన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూన్ 28 ప్రభాతవార్త



హైదరాబాద్‌లో నివాసం వుంటున్న పెద్దపప్పూరు మండలం గార్లదిన్నె గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడు తారక్‌దీప్‌రెడ్డి కోలకత్తాలో జరిగిన స్కేటింగ్ పోటీల్లో రెండవ బహుమతి సాధించాడు. శనివారం అనంతపురం జిల్లా టిడిపి నాయకులు జె.సి పవన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తారక్‌దీప్‌రెడ్డి తండ్రితో పాటు కలిశాడు. ఈ సందర్భంగా జె.సి పవన్‌రెడ్డి తారక్‌దీప్‌రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

తారక్‌దీప్‌ను అభినందిస్తున్న జె.సి పవన్‌రెడ్డి

## మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డిని కలిసిన ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి



జె.సి దివాకర్‌రెడ్డికి పుష్పగుచ్చం అంద చేస్తున్న కేశవరెడ్డి

తాడిపత్రిటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జె.సి దివాకర్‌రెడ్డికి పుష్పగుచ్చం అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్సు కలను నెరవేర్చిన మాజీ మంత్రి పల్లె



ఎమ్మెల్యే, మాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులు, గ్రామస్తులు

అమడగూరు, జూన్ 28 ప్రభాతవార్త

అమడుగూరు మండలం ఏ.కొత్తపల్లి, చిన్నపానిపల్లి, చినగానపల్లి, ఆకులవారిపల్లి మీదుగా ఏ.పుట్లవాండ్లపల్లికి విద్యార్థుల బస్సు సర్వీస్ కలను మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి నెరవేర్చారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు శనివారం కదిరి డిపో నుండి ఆర్టీసి బస్సు సర్వీసును నడిపారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఏడాదిలోనే ఎప్పుడు ఏ పార్టీ చేయని విధంగా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఇలాంటి మంచి పనులు చేపట్టడం ఒక పల్లె రఘునాథరెడ్డికే సాధ్యమని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు వారి తల్లిదండ్రుల ఆశయాలను అర్థం చేసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి పంచాయతీ తరుపున ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని వారు పేర్కొన్నారు.

## కొట్టువారిపల్లిలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అమడగూరు, జూన్ 28 ప్రభాతవార్త

మండలంలోని కొట్టువారిపల్లిలో శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపు మేరకు మండల అధ్యక్షులు రామశెట్టి వేమనారాయణ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రధానిగా వున్నప్పుడు విమర్జెన్సీ విధించడం వంటి విషయాలపైన ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలు గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి.రఘునాథ్‌రెడ్డి, దేశాయి జయచంద్రరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, ప్రతాప్, రమణ, బాలాజీ, లక్ష్మీపతి, మహిళలు పాల్గొన్నారు.

## ఆలూరు సాంబశివారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పసుపులేటి పద్మావతి



ఆలూరు సాంబశివారెడ్డికి పుష్పగుచ్చం అందచేస్తున్న పద్మావతి

యల్లనూరు, జూన్ 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వైసిపి అధికార ప్రతినిధిగా పసుపులేటి పద్మావతికి అవకాశం కల్పించినందుకు ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి, వైసిపి సీనియర్ నాయకులు గొడ్డుమర్రి ఈశ్వర్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందచేసి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీఅభయాంజనేయస్వామికి పూజలు

అమడగూరు, జూన్ 28 ప్రభాతవార్త



మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలిసిన శ్రీఅభయాంజనేయ స్వామికి శనివారం ఆలయ స్థల నిర్మాణ దాత వార్త విలేకర్ రమణ ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అర్చకులు ప్రసాదు పంచామృతం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## మేము మనుషులమే.. పనిభారాన్ని తగ్గించండి

- పంచాయితీ కార్యదర్శుల డిమాండ్
- జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ



జిల్లా పరిషత్ నుంచి ర్యాలీని నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులు

అనంతపురం సిటీ, జూన్ 28 ప్రభాతవార్త

పంచాయితీ కార్యదర్శులు కూడా మనుషులమే నని గుర్తించి తమపై పనిభారాన్ని తగ్గించాలని పంచాయితీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. నూతనంగా ప్రవేశ పెట్టిన విధానాలతో తమ కుటుంబాలకు కూడా దూరం అవుతున్నామని, తమ మనోభావాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ పంచాయితీ కార్యదర్శిల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు జిల్లా పరిషత్ కారా ్యలయం నుంచి కలెక్టరేట్ వరకు శనివారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ.. పంచాయితీ కార్యదర్శులు పనిభారం అధికమవుతోందన్నారు. ఇటీవల పంచాయితీ రాజ్ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కార్యదర్శిలను కించ పరిచేలా ప్రతిరోజు దినపత్రికలను చేతపట్టుకుని నోట్ కెమెరాలో ఫోటోలు దిగాలని సూచించడం సమంజసం కాదన్నారు. పంచాయితీ కార్యదర్శులు తమ విధులైన పారిశుద్ధ్య నిర్వహణ, డ్రింకింగ్ వాటర్, స్ట్రీట్‌లైట్లు నిర్వహణకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారన్నారు. అయితే అందుకు భిన్నంగా ఇతరాత్ర పనులను కార్యదర్శిలపై మోపి పనిభారాన్ని మోపడం పునరాలోచన చేయాలని సూచించారు. ఉదయం 6 గంటలకే పంచాయితీ కార్యదర్శులు విధులలో ఉండాలంటూ చేసిన ఆదేశాల వల్ల పంచాయితీ కార్యదర్శిలలో ఉన్న మహిళా ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను గుర్తించి పంచాయితీ కార్యదర్శిలపై మోపిన అదనపు భారాలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సమాఖ్య రాష్ట్ర నేతలు నాగరాజు, శివమూర్తి, మురళీ, రవికుమార్, ఖాదర్‌వలిలతోపాటు పలువురు కార్యదర్శిలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, డిపిఓ, జడ్పి సిఇఓలకు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు.

## బాధితుడిని పరామర్శించిన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కూటం ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ

బత్తలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త



కాలిపోయిన ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న చిలకం మధుసూదన్ రెడ్డి

బత్తలపల్లి మండల కేంద్రంలోని మోహన్ ట్రేడర్స్ లో గురువారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మండల చిల్లరేకి ఆస్తినిస్తోంది జరిగిన విషయం తెలుసు కున్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి శనివారం గ్రామానికి చేరుకుని బాధితుడు మోహన్ రెడ్డిని పరామర్శించారు. అదే రేపు వద్దని కూటం ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని మోహన్ ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో గురువారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిప్రమాదం కారణంగా దుకాణంలో మంటలు చెలరేగి భారీ నష్టం జరిగిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించి బాధితుడు మోహన్ రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ప్రమాదంలో మోహన్ రెడ్డికి జరిగిన భారీ నష్టాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తరపున బాధితుడికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధ్యక్షులు పుర్రం శెట్టి రవి, సంజీవరెడ్డి, ఎర్రిస్వామి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి, బెస్త శ్రీనివాసులు, డిష్ రాజు, వెంకటస్వామి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు

బత్తలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ మహిళ 17వ తారీఖున ఇంటి నుండి కొడుకుతో సహా వెళ్లిపోయి ఇప్పటివరకు ఇంటికి రాలేదని, ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాలకు మేరకు సదాశివ భార్య శివకాంతది స్వగ్రామం గుమ్మలకుంట కాగా, వీరు ప్రస్తుతం బత్తలపల్లి గ్రామంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి రిషి అనే ఏడు సంవత్సరాల పిల్లవాడు ఉన్నాడన్నారు. సదాశివ కూలి పనికి వెళ్లేవాడని, ఆక్రమంలోనే 17వ తారీఖున ఉదయం 10 గంటల సమయంలో సదాశివ కూలీ పనికి వెళ్లాడన్నారు. ఆ సమయంలో శివకాంత తన భర్తకు ఫోన్ చేసి నేను పిల్లవాణ్ణి పిలుచుకొని తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామంలోని ఓసూరమ్మ స్వామి గుడికి వెళ్లి వస్తానని చెప్పి ఇప్పటివరకు తిరిగి రాలేదన్నారు. ఆమె కోసం చుట్టుపక్క గ్రామాలు, బంధువులు ఊర్లల్లో విచారించినప్పటికీ ఆమె ఆచూకీ తెలియ రానందున శనివారం శివకాంత తల్లి వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు.

## ఉపాధిహామీ శ్రామికులకు పెండింగ్ వేతనాలు చెల్లించండి

-వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి.చెన్నరాయుడు



బి.చెన్నరాయుడు

ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం శ్రామికులకు పెండింగ్‌లో ఉన్నటువంటి బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి.చెన్నరాయుడు కోరారు. శనివారం ఆయన స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. బి.చెన్నరాయుడు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కూలీలకు గత 8 వారాలుగా వేతనాలు చెల్లించలేదని దీంతో మొహర్రం పండుగవేళ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కూలీలకు రోజు వేతనం 700 రూపాయలు ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో నీడ, తాగునీటి సౌకర్యం కల్పించి, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలన్నారు. డ్వామా అధికారులు పని ప్రదేశాలను సందర్శించి సౌకర్యాలను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజినేయులు



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల్లో ఇంజినీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ఏఐటియుసి నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజినేయులు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత వారం రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక సంవత్సరాల నుంచి జీవితాలను నెట్టుకొస్తున్నా కార్మికుల వేతనాలు పెంచాలని మొర పెట్టుకున్నా ప్రభుత్వానికి ఏ మాత్రం చెవికెక్కలేదని ఆరోపించారు. ఇంజినీరింగ్ విభాగ కార్మికుల ప్రధాన సమస్యలు వారికి వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలను యదావిధిగా కొనసాగించాలని, ఇంజినీరింగ్ కార్మికులు విభాగంలో మరణించిన వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అదే విధంగా పదవీ విరమణ వయస్సు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఏఐటియుసి సంపూర్ణ మద్దతు తెలుపుతూ పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధునాయక్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, ఇంజినీరింగ్ కార్మికులు రంగనాథ్, గంగిరెడ్డిలు పాల్గొన్నారు.

## కమిటీలతో కాలయాపన చేయవద్దు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేయకుండా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎన్జీఓ హాల్‌లో నియోజకవర్గ అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మా పోరాటాల ఫలితమే కూటమి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఉన్నతాధి కారులతో కమిటీని వేసి అగ్రిగోల్డ్ ఆస్తులను వెరిఫికేషన్ చేయాలని, స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం సాను కూలంగా స్పందించడం హర్షించ దగ్గ విషయమన్నారు. అయితే కమిటీల పేరుతో నిర్లక్ష్యం చేయకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నారాయణప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి లియాఖతలి, డివిజన్ కార్యదర్శి పవన్, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యం

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త



శరత్‌కుమార్‌రెడ్డి

రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి పార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింత శరత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రముఖ పరిశ్రమ రేమండ్ గ్రూప్ భారీ పెట్టుబడి పెట్టడంపై చింత శరత్‌కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉమ్మడి అనంతపు రంలో జిల్లాలో రాప్తాడు, గూడిపల్లి, టేకు లోడు గ్రామాల ప్రజలు రేమండ్ గ్రూప్స్ రూ.1,201.95 కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు ఏర్పాటు చేయనుందని దీని ద్వారా దాదాపు 6,571 మంది యువతి యువ కులకు ఉద్యోగ, ఉపాధి అవకా శాలు లభించనున్నాయన్నారు. పరిశ్రమల స్థాపన కు అవసరమైన అనుమతులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై అభినందనలు తెలి పారు. రేమండ్ వంటి సంస్థలు పెట్టుబడులు స్థానిక నిరుద్యోగ యువతకు నూత న ఆశలు నింపుతున్నాయని, ఇలాంటి పరిశ్ర మల ద్వారా జిల్లాకు, రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి జరుగుతుం దన్నారు. ఈ పరిశ్రమలు జిల్లాకు కేటాయింపుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, జిల్లాకు చెందిన మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మకు ప్రజా ప్రతినిధులకు నిరుద్యోగ యువత తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం సహకారం తో రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల సమన్వయంతో ప్రజలకు మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని శరత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

## వృద్ధులకు ఇంటివద్దకే రేషన్

ఓబుళదేవరచెరువు, జూన్ 28, ప్రభాతవార్త



బయోమెట్రిక్ నమోదు చేస్తున్న డీలర్ షమూన్

వృద్ధులకు, దివ్యాంగులకు ప్రతి నెలా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఇందులో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా ఉన్న 42 స్టోర్ డీలర్లు వారి పరిధిలో ఉన్న 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులతో బయోమెట్రిక్ తీసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు డిపోల వద్ద వేచి ఉండకుండా నేరుగా ఇంటి వద్దకే రేషన్ పంపిణీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.

## కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం

నల్లచెరువు జూన్ 28 ప్రభాతవార్త

రెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కదిరి నందు నూతనంగా నిర్మించబడు తున్న కళ్యాణ మండపమునకు దాతలు చెవిటి వారి పల్లికి చెందిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి నాగమణి. దంపతులు శనివారం 10లక్షలు విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా దాతలు రెడ్డి వెల్ఫేర్ కమిటీ సభ్యులు కు 2. లక్షల రూపాయలు అడ్వాన్సుగా అందజేశారు. విరాళ దాతలకు కమిటీ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో పాలపాటి దీన్ని ఆంజనేయ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ దేవరెంటి భాస్కర్ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఆశ కార్యకర్త పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లచెరువు జూన్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రగుంట్లపల్లి ఆశా కార్యకర్త ఉమాదేవి వీధి నిర్వహణలో గుండెపోటుతో మరణించడంతో ఆ గ్రామం నందు ఆశ వర్కర్ పోస్టు ఖాళీగా ఏర్పడడంతో ఆశ కార్యకర్త పోస్టు భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ కల్పనా రెడ్డి తెలిపారు. అర్హులైన వారు ఈనెల 30వ తేదీ నుండి జులై 4వ తేదీ వరకు స్థానిక ఆరోగ్య కేంద్రం లేదా స్థానిక సచివాలయంలో దరఖాస్తులను అందజేయాలన్నారు.

ఆధ్యాత్మిక మహా సభలు

## కదిరిలో నిర్వహించడం శుభ పరిణామం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వేద పండితులు

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త

శ్రీఖాద్రి క్షేత్ర బ్రాహ్మణ సమాఖ్య సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీజనార్ధన నంద సరస్వతి వేద విధ్వాన సభలు కదిరి పట్టణంలో నిర్వహించడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. వేద విధ్వాన సభలలో రెండవ రోజు శనివారం గోపూజ కార్యక్రమంతో ప్రారంభమై వేద పరీక్షలు, వేద పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. ఇలాంటి మహోన్నతమైన ఆధ్యాత్మిక మహా సభలు పట్టణంలో మొట్టమొదటి సారిగా జరుపుకోవడం చాలా శుభ పరిణామం అని, ధర్మం నాలుగు పాదాలపై నడవాలంటే వేదాలు, ఉపనిశతులు, పురాణాలు తదితర అంశాలపై ఎంతో ప్రావీణ్యంగల పండితులు, మఠాదిపతులు ఉండబట్టేనని ఆయన ప్రసంగించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం పొందారు. అనంతరం ఖాద్రి క్షేత్ర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో దుశ్శాలువాతో, పూలమాలలతో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. తదుపరి సామవేధ, అధర్వవేద, విద్వాంసులచే తదనంతరం శ్రీకుప్ప శివ సుబ్రహ్మణ్యశాస్త్రి, అవధాని ప్రిన్సిపాల్ ధర్మగిరి వేదపాఠశాల వారు సభ అధ్యక్షత నిర్వహించారు. చివరగా శ్రీబ్రహ్మశ్రీ డా.మొద్దులపల్లి దత్తాత్రేయచే దార్మిక ప్రవర్తన నిర్వహించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులు పరిశీలించిన డిఎంహెచ్ఓ



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్య అధికారులు పై రోజా బేగం

నల్లచెరువు జూన్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డిఎంహెచ్ఓ. పై రోజా బేగం శనివారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రెండవ 2024 2025 సంవత్సరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించగా అనంతరం ఆసుపత్రిలో నిర్వహించిన 13 రకాలైన పనుల కు సంబంధించిన బిల్లుల ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని బిల్లులకు సంబంధించిన ఎలాంటి అవకతవకలు లేవన్నారు ఆసుపత్రి నిర్వహణలో చిన్నపాటి లోపాలు ఉన్నాయని సరి చేసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కల్పనా రెడ్డి. అలేఖ్య. సిహెచ్ఓ రామచంద్రారెడ్డి. సూపర్వైజర్ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు

## పౌర హక్కులను వినియోగించుకోవాలి



పౌరహక్కుల చట్టాలపై అవగాహన సదస్సు

నల్లచెరువు జూన్ 28 ప్రభాతవార్త

గ్రామాలలో ప్రతి ఒక్కరూ పౌర హక్కులను వినియోగించుకోవాలని తాసిల్దార్ రవికుమార్ ఎంపీడీవో రఘునాథ గుప్తా పేర్కొన్నారు మండలములోని డి రమణప్ప గారి పల్లి గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ కాలనీ వాసులతో సమావేశం నిర్వహించి పలు చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాలనీలో డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వర్షపు నీటితో మురుగునీరు కలిసి ఇళ్లలోకి చేరుతున్నాయని దీంతో కాలనీవాసులు పలు ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని వారు కోరారు ఎంపీడీవో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీదేవి. వి ఆర్వో శ్రీనివాసులు. కానిస్టేబుల్ రమణ. విఆర్ఏలు పతి. శ్రీనివాసులు వెంకట దాసు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథుడు

తాడిపత్రిరూరల్, జూన్ 28 ప్రభాతవార్త



తాడిపత్రి మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శని వారం ప్రత్యేక పుష్పాలం కరణతో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం అర్చ కులు సుబ్బారావు, రంగ నాథశర్మ, ఇంద్రకుమార్ శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించి అనంతరం జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ రామాంజనేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## ఆర్డీటి సంస్థ పరిరక్షణకు చర్యలు తీసుకోండి

కూడేరు, జూన్ 28 ప్రభాతవార్త

మహనీయుడు ఫాదర్ ఫెర్రర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి) అనంతపురం జిల్లాలో 1969 సంవత్సరంలో చిన్న చినుకుగా మెదలైన ఈ మహా యజ్ఞం నేడు దాదాపు మూడు జిల్లాల్లో విస్తరించి పేదల పాలిట సంక్షేమ ప్రధాయినిగ మారింది. ఆరోగ్యం బాలేదు మన ఆర్డీటి ఉంది, చదువు కోవాలనుంది మన ఆర్డీటి ఉంది, ఇల్లు కట్టుకోవాలని ఉంది దానికి మన ఆర్డీటి ఉంది, ప్రతి పెదవాళ్లకు ఆర్డీటి సంస్థ అండ ఉంది. కనుక కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ నిలిపివేయడంతో ప్రస్తుతం జిల్లాలో లక్షలమంది ఇబ్బంది పడుతున్నారని కావున కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేసి ఆర్డీటి సేవలు తిరిగి కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ కలిసి విజ్ఞప్తి చేశారు.

